గోలకొండ పత్రిక

౧౦౩౨౬౭

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No. N. 45 హైద్రాబాదు—దక్కన్. REGISTERED No M 2185

సంపుటము ౨ } ప్రభవ సంవత్సర జ్యేష్ఠ శు॥ ౯ బుధవారము. (౮ జూన్ ౧౯౨౭) { సంచిక ౧౦.

జనగాము తాలూకా

(స్వకీయ విలేఖరి)

గంగోత్పత్తి

జీడికంటికొక కోసుదూరమున గొల్లనకొండ పొలిమేరలో నొక చెల్మయందు మూడడుగులలోతు మంచినీటి గుంట ద్రవ్వగా అడ్డగించలో నీరూరుట వింత మాయెను. మండువేసవిలో నేలపైని నీరూరుట అమాయికుల కాశ్చర్య మగుటచే నీను గంగాభవాని కాశీ క్షేత్రమునుండి యిచ్చటికి వచ్చెనని కొందరు పెద్దలు సిద్ధాంతము చేయుట వలన దాని వెంబడి భువనగిరి జనగాము తాలూకా ప్రాంతములనుండి చుట్టుప్రక్కల గ్రామములవారందరు వచ్చి చెలమలో స్నానపానాదులు జేసి దాన ధర్మములు జేసుకొనుచున్నారు. వైశాఖ శు॥ ౧౫మినుండియుత్సవ సమారంభమైనది. తెనుగులో రాబోవు కాలమునకు కొకపని కలిగినది. అసలీ నీరూరుటకు కారణము నేల పల్లముండవచ్చు నేకే విశేషము లెవ్వియు లేవు.

జాతర అభివృద్ధి

గత కృష్ణపక్షము నాడు జీడికంటికి మోటారులో ప్రత్యేకించి యభివృద్ధికై మెంబరులగు నొక తెల్లదొర సర్కిలు నుండి వచ్చిరి. స్వస్థానమహాత్మ్యము గూర్చి స్థానికులనడిగి సంస్కృతములో స్థలపురాణమగు 'వీరాచలమహాత్మ్యము' దీసుకొనిరి. జాతర యభివృద్ధికి మీరేల ప్రయత్నము సేయరు ప్రత్యేకించి మీకేమైన సాయము చేయవలెనా యని ప్రశ్నించిరి. జాతర సమయములో చార్జి తగ్గించవలయునని స్థానికులుత్తరము జెప్పిరి. ఇది యాత్రికుల కెంత మేలో యూహింపుడు.

సమదృష్టి

జన్నాము తాలూకాలో నేరేడు దినములలో నొక గొండ్లవాడు అక్కారి పన్ను చెల్లించలేక ఉరివేసుకొని ప్రాణత్యాగము చేసెను. కల్లుక్రయ విక్రయముల వృద్ధికొరకై మా ప్రభుత్వము నదుపకది తాత్కాలికము గాదా?

వ్యవసాయము

జన్నాము తాలూకా ప్రాంతప్రదేశములు వానలు లేక చెల్కలయందు గుంటకలు గొట్టుట ముగించిరి. వరిపొలములలో రైతులందరు గొర్రుతోలి పశుల ఎరువు పెట్టుచున్నారు. కొందరు చెరువుల పూడిక తీయుచు గ్రామముల పరిశుభ్రపరచుచున్నారు. పశుల కొట్టములు గట్టుచున్నారు.

పశువులు

జన్నాము తాలూకాలో పశువులు మేతలేక ... పట్టరాని ... చెట్లయాకు మేపుచున్నారు. ... పశువుల మేపుచున్నారు. ఇట్లయిన పశువులెట్లు బ్రతికెను? భవిష్యత్ వ్యవసాయము ఎట్లు నడచునో స్ఫురించదు. భువనగిరి తాలూకా యందున్న మూటకోరు ఇర్గూరు మొదలగు కొన్ని గ్రామములలో మాత్రము పశువుల మేతకంత యిబ్బందిలేదు.

కాలస్థితి

పగలంతయు సూర్యభగవానుడగ్ని కురిపించుచున్నాడు. రాత్రి సాంతము మేఘము లాకసమంత గప్పి పెరయుచు నదుమమన్నవి. గత బుధవారమునాడు భువనగిరి తాలూకా నర్సాపురము మొదలగు కొన్ని యూళ్లయందు వడగండ్లవాన బడినది.

వ్యవసాయకుల విషమావస్థ

నిజాం రాష్ట్రములో నల్లగొండ జిల్లాయందులో జన్నాము తాలూకా రైతులవలె వచ్చిన యవస్థ మరెవ్వరికి రాలేదని చెప్పిన అతిశయోక్తి గాదు. ప్రకృతి ప్రతికూలమైనది. ... బచ్చువారి తాలూకా యందీ యేడు ... పన్నులకై ... గ్రామోద్యోగులు సిద్ధాంతమును పురస్కరించుకొని ... చేయుచున్నారు. ఇక నూటికి పది ... ఇవియున్ని భోగం పోరుపోయి వలసవచ్చిన పదేండ్ల క్రిందటి బకాయిలకొరకు పీడ రైతులను ... చేయుచున్నారు. ఇప్పుడీ రైతుల కష్టమెచ్చి ఆదరించువారెవరు?

నిజాం రాష్ట్ర హిందూసంఘ సంస్కార మహాసభ

౬, ౭ అమర్దాదు (౧౨, ౧౩, జూను) తేదులయందు

శ్రీమతి సరళాదేవి చౌధురాణి బి. ఏ. గారి

అధ్యక్షతక్రింద జరుగును.

ఎల్లరు విచ్చేయ ప్రార్థితులు.

రామచంద్రనాయకు ఎం. ఏ. బారిస్టర్

ఆహ్వాన సంఘాధ్యక్షుడు.

హిందూసంఘ సంస్కారము

ఈ కాలమున హిందూ సంఘమునందనేక అల్లకల్లోలములు జరుగుచున్నవి. సాంప్రదాయములందేమి, ఆచార వ్యవహారములందేమి ఎన్నియో మార్పులుగలిగినవి. కొందరికి మార్పులు బొత్తిగా అయిష్టము. కొన్ని మార్పులవసరమని కొందరు తలచుచున్నారు. పాశ్చాత్య పద్ధతులతో మనము తులదూగవలెనని కొందరు మరియు జాతీయత నిలువబెట్టవలెనన్న పట్టుదలగలవారు మరికొందరు. పూర్వాచార పరాయణులను ఛాందసులనియు, వెట్టివారనియు దూషించువారు కొందరు. నవీనాభిప్రాయము గలవారిని ద్వేషించువారు కొందరు. ఎవరెట్లున్నను అవసరములనుబట్టి కాలక్రమేణ అందరును మార్పులను పొందవలసిన వారగుచున్నారు. శ్రీవైష్ణవుని చూచినంతనే "సచేలస్నానమాచరేత్" అని పలుకునట్టి వీరవైష్ణవులు జట్కా బండివానితో సమానముగ కూర్చుండవలసిన వారగుచున్నారు. ముట్టరానివారనియు చెప్పరానివారనియు గ్రామము వెలుపలనే నివాసము చేయువారితో రైలుబండిలో సమానముగ కూర్చుండుట తప్పనిసరియైయున్నది. వేదాధ్యయన సంపన్నుడైన శ్రోత్రియుడు తన కుమారునకు వేదములు చెప్పుచుండుటకన్న ఆంగ్లేయ భాషాభ్యాసము ప్రశస్తమనుకొనుచున్నాడు. పట్టపరీక్షయందాతడు "విక్టోరియాహోటలు" లోనో "అజీజాకంపెనీ"లోనో ఉపాహారగించుటయందు తప్పేమిలేదని భావించు పుత్రునకును మడిపంచె ధరించనిదే నీరైనన్ను త్రాగుట కర్తవ్యము లేదని తలంచు తండ్రికిని, గౌరమ్మ, తులసీపూజలు చేయునట్టి భార్యకును, మేజాబల్లపైన నాటు బూట్లతో భుజించనిచ్చగించు భర్తకును, సభలకు వెళ్ళి ఉపన్యాసముల నియ్యవలెనన్న యపేక్షగల కోడలికిని, నాయాజ్ఞలేనిదే భర్తతో సహితము మాట్లాడగూడదని శాసించి రాత్రి కాలాతీతమైనను మనిమిపాట్లతో వత్తులు చేయుచు పడకటింటివద్ద కావలిగాయు అత్తగారికిని హిందూ గృహమునందు పరస్పర మైత్రి ఎట్లు గలుగును? అట్టి యుద్వేషమునే ఎన్నిగృహములు నరకములుగా మారి సుఖ సంతోషములు నామమాత్రమునకైన గానరాకున్నవి.

మద్యపానాది దురాచారముల యందాసక్తి జనసామాన్యమునందు హెచ్చుగనేయున్నది. కన్యాశుల్క వరశుల్కములు ప్రబలమున్నవి. స్వార్థపరులగు తల్లిదండ్రులు తమకన్న బిడ్డలను, కటికవానికంటె నిక్కనిర్దయతో చెరమాడుచున్నారు. అనుకూలదాంపత్యముల మాట తలపెట్టుటయే లేక నిర్బంధవైధవ్యమెంతయో అనర్థదాయకమగుచున్నది. వృద్ధవివాహములు, రజస్వలాపూర్వ బలాత్కార సంభోగములు, ఎందఱో స్త్రీల జీవితములు దుఃఖపూరితములుగా జేయుచున్నవి. శుభకార్యములయందును, ఉత్సవదినములందును వేశ్యలు అప్పటికి పిలిపింపబడుచున్నారు. కళావంతుల వివాహితులైయుండి హిందూ సంఘమును కళంకపూరితముగా జేయుచున్నారు. మితవ్యయము అగౌరవముగ పరిగణింపబడుటచే ఎన్నియో కుటుంబములు అప్పులపాలై అనేక కష్టముల ననుభవించుచున్నారు. ఏకపత్నీ వ్రతము కృతయుగపు మాటయైనది. బహుభార్యాత్వమే పురుషత్వమునకొక్క అవసరమని భావింపబడుచున్నది. స్త్రీ పక్షిపగలు రాత్రిసంచారము చేయు పురుషుడు తన ప్రవర్తన సిగ్గుకరమైనదని తలంచుటయే లేదు. సంఘమువారు సహిత మాతనియెడ యావంతయు హేయభావమును జూపుటలేదు. నిమ్నజాతులవారి స్థితి గమనింపబడక పోవుటచేత వారు మతాంతరులగుట సంభవించుచున్నది. వారు హిందూ దేవతల నారాధించుచు, అగ్రజాతులవారిని గౌరవించుచు హిందూ సంఘమునకు చెందియుండినంత కాలము వారి గోడు వారి స్థితి గమనింపబడుటలేదు. అస్పృశ్య మాత్రము నియైనవారు భావింపబడుటలేదు. మతాంతరులుగా మారినవారికి గలుగుచున్న గౌరవము వారినెట్లుల పురికొల్పునో హిందూసంఘ నాయకులు, మతాచార్యులు తలపోయుట లేదు. పతితోద్ధారణ సమస్య మిక్కిలి గడ్డుదగనదిగాను హిందూ సంఘమును సక్రమ పద్ధతులపైన నడపు భారము పూర్వమునుండి సంఘములోని పెద్దలు మతాచార్యులపైన గలదు. శాసనముల నతిక్రమించువారియెడ వారు బహిష్కారాయుధమును ప్రయోగించుచుండిరి. ఇప్పుడు సంఘ బహిష్కారాయుధము వాడిగాలేదు. దానిని ప్రయోగించుటకు సాహసమూ లేదు. ప్రయోగింపవలసిన సమయములందైనను ధనాశా పిశాచమునకు లొంగిపోవుట సంభవించుచున్నది.

హిందూ సంఘము కలగూరగంపవంటిది. దీనియందెన్నియో శాఖోపశాఖలు గలవు. ప్రస్తుతము ప్రతి తెగవారిలో కొందరు సంస్కరణముల నపేక్షించుచున్నారు. తమలోనున్న అనాచారములు, దుర్వ్యసనములు మున్నగు వానిని పారద్రోలుటకు ప్రయత్నించుచున్నారు. హైద్రాబాదులో రెడ్లు, వెలమలు, యాదవులు, వైశ్యులు, వేశ్యలు, పద్మశాలీలు, మున్నూరువారు, ముదిరాజవారు, తోటబలిజెలు, గోలకొండ వ్యాపారులు మున్నగు సంఘములవారు తమ సంఘాభివృద్ధికై ప్రత్యేక కృషి సలుపుచున్నారు. ఇవియన్నియు సంస్కరణ భావ ప్రేరితములే. మొత్తముపైన హిందూ సంఘమునకంతకును సంబంధించిన సమస్యలు కొన్ని గలవు. వానినన్నిటిని గురించి ఆలోచించి, సమన్వయించుకొని భావ్యాభివృద్ధికి హేతుభూతములైన తీర్మానములను జేయుచుండవచ్చుచున్నది హిందూసంఘ సంస్కార మహాసభ. దీనియొక్క ఆరవ సమావేశము రాబోవువారము హైదరాబాదునందు ప్రేంథిమేటకులో జరుగనున్నది. హైదరాబాదున ఈ సమావేశము రెండోపర్యాయము జరుగనున్నది. ఇక్కడనే నాలుగు నెలలు మహారాష్ట్ర ప్రాంతమునసే జరిగిన ఆంధ్రోద్యమమానందముపై, ఆంధ్రజన సంఘములు, సభలు, పత్రికలవలన జనులయందు నూతనోత్సాహముగలిగిన తర్వాతజరుగుచున్న ఈసంస్కారసభ మొట్టమొదటిది. దీనియందెక్కువ జనులు ఆంధ్రప్రాంతమునుండి ప్రతినిధులుగా జేరి ఆంధ్రదేశమున కవసరములగు తీర్మానములను ప్రవేశపెట్టుటకు ప్రయత్నించవలెను. ఏడవసమావేశమును ఆంధ్రులకు కేంద్రస్థానమగు ఓరుగల్లు పట్టణమున కాహ్వానించుటకు సంసిద్ధులై ఓరుగల్లు ప్రతినిధులు రావలయుననియే మేముగోరుచున్నాము. (ఒక సంఘాభిమాని)

చందా దారులకు సూచన

ఇంతవరకెన్నియోసార్లు ప్రకటింపబడినను కొందరు వి. పీలను తిరుగగొట్టుచున్నారు. ఇందువలన మాకనవసర వ్యయము భరింపవలసి వచ్చుచున్నది. తమకు పత్రికయవసరము గుచో ముందే ఒక కార్డు వ్రాసిన చాలమేలు జేసిన వారగుదురు. కనుక భాషాభిమానులగు చందాదారులు గమనింప ప్రార్థితులు.

గో. ప. వ్య.

ఉచితము

జీడికంటి రామకథ ము వెల ౨ అణాలు
గ్రంథాలయోద్యమము ,, ౨ ,,

ఈ పుస్తకములు ఒక అణా తపాల బిళ్ళ పంపువారి కుచితముగ పంపబడును. కొన్ని ప్రతులు మిగిలియున్నవి త్వరపడుడు.

గోలకొండ ప్రెస్
హైద్రాబాదు.

నా ప్రచారము

కనుమనూరు

ఈ గ్రామము మధిరనుండి ౧౨ మైళ్ల దూరమున ఆత్మకూరు సంస్థానములో చేరినది. ఇందు సుమారు మూడు నాలుగు వందల యిండ్లున్నవి. ఇచట పాఠశాలలు కూడ లేకుండెను. పాఠశాలయే లేనప్పుడు పఠనాలయములే గాని గ్రంథాలయములే గాని స్థాపించుట దుర్లభము; కనుక గ్రామ ప్రముఖులగు శ్రీయుతులు మైలాపురము నాగయ్య శ్రేష్ఠి పేడిశెట్టి మల్లయ్య శ్రేష్ఠి పటేల్ కృష్ణా రెడ్డిగార్ల సహాయమున నొక పాఠశాల యేర్పాటుచేయబడినది. ప్రస్తుతము ౨౦ మందిగురు బాలురు సిద్ధమయినారు. శ్రీయుత సేతు రామాచారి గారు ఉపాధ్యాయులుగా నున్నారు. ఇదియును గాక పై ప్రముఖులు తెనుగు, గోలకొండ పత్రికలకు చందాదారులగుటకు వాగ్దానముల జేసియున్నారు.

నారాయణపేట

ఇచ్చటి శ్రీ విశ్వేశ్వర గ్రంథ నిలయమును జూచితిని. పుస్తకములు చక్కగా నున్నవి. గ్రంథాలయ కార్యదర్శులు శ్రీయుత సుదామపురము మల్లప్ప శ్రేష్ఠిగారు. వీరి విద్యా ప్రేమయున్ను గ్రంథాలయ మేర్పాటుచే తెలియబడుచున్నది. ప్రస్తుతము నిది మహబూబు నగరము జిల్లాలోని గ్రంథాలయములలో మొదటిదిగా చెప్పదగినది. గ్రంథ సంఖ్య స్వల్పముగా నున్నది. త్వరలో పెంపొందగలదని నమ్మకము. ఇందులకు వారపత్రికలు రెండు అర్ధవారపత్రికలు ౧, దిన పత్రిక ౧ మాసపత్రికలు ౫ మొత్తము ౧౫ పత్రికలు వచ్చును. కొన్ని కొన్ని కాలాంతరముల నుపన్యాసముల జరిపించుటకు ఏర్పాటు చేయుటకు వీలులేకపోయినది. శ్రీయుత మల్లప్ప శ్రేష్ఠిగారి విద్యాభిమానము కడు ప్రశంసనీయము.

ఇట్లు,

— కందె సర్వోత్తములు గుప్త

నలగొండ

(స్వకీయ విలేఖరి)

స్వతీయ స్త్రీసమావేశము

౨౬—౩ తేది బుధవారమునాడు ౧౬౧౯ స్త్రీసమావేశము జరిగినది. శ్రీమతి నర్సింగరావు లక్ష్మీనరసమ్మాంబగారు ముఖోపన్యాసము గావించిరి. మల్లెపల్లి నరసింహారావుగారి భార్య అధ్యక్షురాలుగ నున్నారు బసెవరు. ఉపన్యాసకురాలుగారు గృహిణీ ధర్మమును గురించి ఉపన్యాసమిచ్చిరి. నిగమ భాష్యములనుండి యెన్నియో శ్లోకముల నుదహరించిరి. లక్ష్మీనరసమాంబగారి సంస్కృతాంధ్ర భాషా పాండిత్యము మిక్కిలి ప్రశంసనీయము. ఈమెగారి ఉపన్యాసము ఇచ్చటి స్త్రీలలో నొక నూతనోత్సాహమును జనింపజేసినదని చెప్పవచ్చును. ఇదివరకు కొలువు సభలలో జరుగవలెనని చెప్పె. సభవారము నాడు ఒక గాయకుడు ప్రశంసాపూర్వకమై పాడెను. అప్పుడప్పుడు మా స్త్రీవిద్యను గురించి యుపన్యసించవలెను.

మహాశివరాత్రి

౨౮—౩ తేది బుధవారము నాటిరాత్రి నాగులవంచలో నొక మహోత్సవము జరిపించుట అతి విశేషముగ పరశురాముని ప్రతిష్ఠితమైనది. ఇచట పండుగలు విశేషముగా నుండుటకిది యొక నిదర్శనము. ఇటీవల కలరా పల్లెయును గ్రామమునగూడ ఒకవీధి పూర్తిగా తగులబడి పోయినది. విశేషముగ నష్టము కలిగినది.

ప్రతికూల దాంపత్యములు

(మల్లెల లక్ష్మీనరసింహారావుగారు)

మన హిందూ సంఘమున నేమూల జూచినను ప్రతికూల దాంపత్యములచే వ్యాపించి యున్నవి. అనుకూల దాంపత్యములదృశ్యములైనవి. మన సంఘము అభివృద్ధి గనజాలకుండుటకు ఇవియే వేరుపురుగులు. ఈ కంటకములు నశింపనిది సంఘవృక్షము పత్రఫలశోభితమై పెంపొందజాలదు. ఇంట గెలువనిది రచ్చ గెలువజాలము అనునట్లు మన గృహసంబంధమైన వ్యాపారమునందే మనకెన్నియో సంకటములు ప్రాప్తించుచున్నప్పుడు తదితర సంకటములు లెక్కింపవలెనా? మానవుడు జన్మమెత్తినది మొదలు వివాహము కానంతవరకు ఏస్వల్ప సౌఖ్యమునైనను గూరగొనక ఏమో కాని ఆ బంధనమగ్న్యా తగిలింపబడిన పిదప సర్వ సౌఖ్యములను గోల్పోవును. ఇట్లు అగుటకు కారణమేమి? స్వయంవర వివాహములు అనుకంటె నిర్బంధ వివాహములు ప్రబలుట, ఇట్లు నిర్బంధముగా మహాపాపమగు వివాహములు గావించబడుటచే అన్యోన్య ప్రేమ నశించుచున్నది. భర్తకు భార్య యందిష్టము లేక పోవును. భార్యకు భర్త యందనురాగము జనించుట మన్నగుణమే ప్రబలును. పురుషుని మనస్సు పరిపరి విధముల బోవును. స్త్రీకిని అట్లే యుండును. తన స్త్రీ యందనురక్తి లేక పోవుటచే పరస్త్రీల గోరజాచును. దాన ధన వ్యయమును, వీర్య వ్యయమును ప్రారంభమయి అనుసరించి తగును. యౌవనమునందంతయు బలహీనుడై కొనరాక పోయినను వార్ధక్యము సంప్రాప్తమైన ముదిమియును, రోగమును స్వేచ్ఛ ప్రాప్తములై జీవితము దుర్భరమగును. ధనహీనుడగు సిరి యుండుంటచే అప్పు మదరిచేరనుండును. సంసారమోహములచే లోనయి జీవితమును వాటి అనుభవము కొరకే వ్యయపరచుచుండును. తాను చేయవలసిన విధులను మరచి నిష్ప్రయోజనముగా పరమాత్మ స్వరూపమైన కాలమును వ్యయపరచును. ఈశ్వరుడు ప్రసాదించిన దివ్యశక్తులన్నియు పనికిరాని కార్యములచే చెడిపోవుచున్నవి. సదా సర్వేశ్వరుని సేవకుండినయెడ నియమింపబడిన మానవుడు వివేకమును విడనాడి అభ్యుదయ మార్గమును గనజాలకుండుట ప్రస్తుత సంఘమునందుండు విపదాకారములే నానాటికి చేరుచున్నవి. అందు అతిబాల్య వివాహములు కన్యాశుల్క వరశుల్కములు ముఖ్యములు.

యూనానీశరీరారోగ్యసంజీవి.

డా॥ యం. అజీజుద్దీన్ సాహెబ్ వారిచే కనిపెట్టబడినది.

సర్వకాలముల యందును కాలవిపర్యాస లేకుండా ఉపయోగించదగిన లేహ్యము

ఇది రక్తమును శుద్ధిపరచును. క్రొత్త రక్తమును పుట్టించి మనోల్లాసము కలిగించును. జాఠరాగ్నిని ఆకలి పుట్టించి కాయసిద్ధి చేయును. అజీర్ణ పైత్య రోగములను, సర్వ మేహములను, సెగ, సవాయి దుర్గుణములు, నరముల, వీర్యనష్టమువలన కలుగు సర్వ వ్యాధులను క్షయ, శ్వాస, శ్లేష్మ, రోగములను మది విషముల మూలకంగ రోగములను నశింపజేయును. సులాసాగా కాలవిరోచనము చేయించును. స్త్రీల శ్వేత రక్త సనుమ ప్రదర రోగములకున్న సరబహిష్టు దుర్గుణములను అద్భుతముగా కుదుర్చును. ఇది మొదలు నమసరించియుండు సర్వ వ్యాధులను నివారణచేసి జ్ఞాపకశక్తి నేత్రరోగములకున్ను బాగుచేయును. యీ లేహము నవమాలికలతో తయారు చేయబడినది. ఇందులో రస విష గంధకాదులు లేవు. ఉన్నట్లు రుజువైన యెడల రు ౫౦౦ లు బహుమానమియ్యబడును. ధనికులకు పేదలకు అందరకు ఉపయోగపడునట్లు తక్కువ ధరకు యిచ్చుచున్నాము. ఈ లేహము సేవించిన ప్రతివారును దీని గుణములు తెలిసికొనిన పిమ్మట ౨౪ తులముల లేహము 24 తులముల బంగారము ఖరీదు చేయునదని దృఢముగా నమ్మగలరు. ఈ లేహము ప్రతి బిడ్డపిల్లలకు మిక్కిలి అవశ్యకమైన దని దృఢముగా నమ్మవలయును.

24 తులముల లేహ్యము వెల ఖర్చులసహా రు 2—8—0 లు. మూడుగోలీలకు సరకుమచ్చు లేహ్యమునకు రు 8—0—0 లు ముందుగా పంపవలెను.

మావద్ద అన్ని వ్యాధులకు దివ్యౌషధములు గలవు. వలయువారు జబ్బుయొక్క లక్షణములు తెలిపినయెడల యుక్తమైనవి రు 2—8—0 లు కిమ్మతును సుప్రసిద్ధ అపురూపము తయారుచేసి పంపుదుము. వి. పి. చార్జీలు వారివి ప్రత్యేకంగా చెల్లించవలెను.

వలయువారు — యం. సులేమాన్ బేగ్,

ప్రొప్రైటరు.

యూనాని ఆయుర్వేద వైద్యశాల

...రము, గోగాంది జిల్లా అని వ్రాయవలెను.

స్థానిక వృత్తాంతములు

ప్రభుత్వ సభాధ్యక్షులు

మహారాజా కృష్ణ ప్రసాదు బహాదురు యెమినుస్సల్తనత్ గత ఆదివారమునాడు మైలవరం బాలభారతి సమాజమువారి „సావిత్రి” నాటకమును దర్శించిరి. కంపెనీ మేనేజరుగారు శ్రీవారిని పుష్పమాలలతో సత్కరించిరి.

శేషాద్రిరమణకవులు

ఈకవి పుంగవులలో పెద్దవారగు శ్రీమాన్ శేషాచార్యులు గారు గత ఆదివారమునాడు ఆలంపూరునుండి శాసనముల ప్రతులు తీసికొని వచ్చిరి వారు ఇవి త్వరలో తీసిన శాసనములు పరిశోధించుచున్నారు.

బిరుదములు

చక్రవర్తిగారి జన్మదినోత్సవ సందర్భమున నిజాం రాష్ట్రీయులైన ఈ క్రిందివారికి బిరుదము లొసంగబడినవి.—

మిస్టర్ ఎఫ్ సి బ్రాహ్ము, పోలీసు కార్యాధ్యక్షులు

నైటుహుడ్ (Kinght bood)

సర్ జె ఇ. ఆర్మ్‌స్ట్రాంగ్ పోలీసు కార్యాధ్యక్షులు, సి ఐ ఇ

గోస్వామి ప్రతాపగిర్ వర్సింగీర్జి గారు రాజా

గోసాబాయి హర్కసీ ఖోండిము స్పాజరు

ఖాన్ బహదర్

జరీమా

ఇంతవరకు ౧౨ వ ఇస్ఫందార్ సన్ ౧౩౪౫ ఫసలీ నాటి బైస్కిళ్లకు ఖందీళ్లు వుంచవలెదనని ప్రకటింపబడెను అంకిమార్పులచేయబడినవి పన్నెండు రాత్రియందును సంధ్యా వెలుతురుండునప్పుడు, బైస్కిళ్లకు ఖందీళ్లుంచవలసిన అగత్యములేదు అను విషయము తొలగింపబడినది అనగా సాయంత్రమునుండి ఉదయమువరకు ఇతరబండ్లవలె బైస్కిళ్లకు ఖందిళ్లనుంచవలయును.

సవరణ

హైస్కూలులీవింగుసర్టిఫికేటు పరీక్షా ఫలితములయందు కరె సంఖ్యలక్ష్మణ వి ప్రకాష్, ౨౫౫ ఎస్ సోహించాయా, ౧౭౭౦ మహమ్మదు అబ్దుల్ వాహెద్ సిద్దికి, ౧౫౨ జి. రామారావు కొత్తకె ముస్తకిల్ దేవికేస్, ప్రథమశ్రేణిగా యుత్తీర్ణులయినారు. పొరపాటువలన గతసంచికయందు మూ. లో అనిపడినవి. కనుక గ్రహించప్రార్థితులు

మదనుగారు శోత్వాలు

షాల్వ మహబూబలీ సా॥ యుద్యోగకాలపరిమితి యందొక సంవత్సరము పొడగింపబడినది

మున్సిఫుల మార్పులు

సయ్యదు అహమదు హుసేని సా॥ వరంగల్లునుండి కరీంనగరమునకును, సయ్యదు షైజుహుసేన్ సా॥ కరీంనగరమునుండి వరంగల్లుకు మార్చబడిరి

విద్యుద్దీపములు

హర్మగూడెము, ఉస్మానియా జ్వరల ఆసుపత్రి, చదరఘాట్టు, ఖంకేసనుండి దావుల్ షఫాహాస్పతుక ప్రక్కన పోలీసుఠాణాకు, త్వరలో విద్యుద్దీపములు అమర్చబడును, ఇంతియుగాక నగరముయొక్క అన్ని భాగములయందు దీపములనేర్పాటుచేయ ఆలోచించుచున్నారు.

లా పరీక్షలు

గత ఆదివారమునుండి ఉస్మానియా ఎల్ ఎల్, బి పరీక్షలారంభమయినవి

మహమ్మదలీ గారు

ఆలీ సోదరులలో నొకరగు మహమ్మదలీగారు గత శనివారము నాడిచటికి వచ్చియున్నారు. వీరు అస్గరు సా॥ బారిష్టరు గృహమున నివాసమేర్పరచుకొనియున్నారు

సుండలాధికారి

గుల్బర్గా తాలుక్దారులగు నవాబు హుసేన్ నవాజ జంగు బహాదురు ఉపకార వేతనము కోరుచు ప్రభువుగారి సన్నిధికి దరఖాస్తు పంపుకొనినట్లు తెలియుచున్నది

శ్రీ శేషాద్రి రమణకవుల పర్యటనము

జంట కవులలో నొకరగు శ్రీమాన్ భూసాటి శేషాద్రి రమణాచార్యులు గారు మహబూబు నగరము జిల్లాలో పర్యటనము చేయుచున్నారు. బ్రహ్మశ్రీ సూర్యనారాయణ శాస్త్రిగారు పరిశోధన కార్యములు సలుపుచు గ్రంథాలయోద్యమమునకై కృషిసలుపుచున్నారు కాటకొండలో ఏమ్మారెడ్డి దేశాయి గారు గ్రంథనిలయము విషయములో వాగ్దానము చేసిరి మద్దూరులో నాలుగు శాసనముల ప్రతులు తీయబడినవి కాటకొండలో నొకశాసనము ఐయిదు తాళపత్ర గ్రంధములు లభించినవి ఇవి ఆపూర్వమైనవియాములుగలవియని తెలియుచున్నది వీరు గిరిగాపురము, కోసూరు మక్తల్ నారాయణపేట వెళ్ళి జూన్ ౧౦౧ తేదీవరకు పర్యటనము ముగించెదరు

నిజాముగారి పర్యాట

బాల్టను దొరగారు ఆరు నెలల సెలవు మీదవెళ్ళినందున వారి స్థానమున ఎల్. ఎం క్రాంఫుదొరగారు హైదరాబాదు రెసిడెంటుగా నియమింపబడిరిగదా రాజప్రముఖులగారిచే నేర్పాటు చేయబడిన క్రొత్త నియామక సందర్భమున దర్బారు జరుపుటాచారమైయున్నది క్రాంఫుదొరగారు వచ్చిన తర్వాత జరుగవలసినదర్బారు మహాఘనతవహించిన మన ప్రభువుగారి శరీరము నారోగ్యముగానుండుట వలన వెంటనే జరుపుటకు వీలుగలుగలేదు గత గురువారమునాడు పైవిషయమున దర్బారు జూబిలీహాలులో జరిగినది రాజప్రతినిధిగారిచే పంపబడిన కాగితములు ఖరీతాను రెసిడెంటుగారు నిజాం ప్రభువుగారికి ఇచ్చుటాచారమైయున్నది మొట్టమొదట ప్రభుత్వ సభాధ్యక్షులగు మహారాజా బహద్దురు గారు బోల్టారములో రెసిడెంటుగారిని దర్శించుటయు ఆయనతో కలిసి రెసిడెంటుగారి దర్బారునకు వచ్చుటయు జరిగెను

రెసిడెంటుగారు లోనప్రవేశించిన తోడనె వారికి ప్రత్యేకముగ నమర్చబడియున్న ఉచితాసనమును ప్రభువుగారు అర్పించి గౌరవించి వారుతెచ్చిన కాగితములను తీసుకొనిరి. నవాబు సర్ అమీనుజంగు బహాద్దురు గారు రెసిడెంటుగారి నియామకపత్రములనుచదివిరి. మహారాజా బహద్దురు గారు వాక్యాత్తరు రెసిడెంటుగారికిని, సక్రటరీగారికిని మేడము రాబ్సను కర్నలు క్రాంఫు బెయిలాస్ (జనరలు ఆఫీసరుకమాండింగు) గార్లకును ఇచ్చిరి నవాబు సరియుద్దౌలాబహాద్దురుగారు ఇతర గొప్ప ఉద్యోగస్థులకు పాన్ అత్తరు ఇచ్చిరి.

ప్రభువుగారును, రెసిడెంటుగారును పరస్పర యోగక్షేమ విచారణాది సంభాషణములు జరిపినతరువాత దర్బారు ముగిసెను

అడిక్మేటుపుటు

చక్రవర్తిగారి జన్మదినోత్సవము

పంచమ జార్జి చక్రవర్తిగారి జన్మదినోత్సవమును అదిక్మేటయందు సేవాసమితి వారు సమాప్రమముగా నడిపిరి. పాఠశాల బాలురు యూనిఫారముతో „గాడ్ సేవ్ ది కింగు” చేసిరి రాజును రక్షించుగాక యను పతాకమునెత్తి సికోబాజా ఖజ్యతిలకో సూచేసిరి పాఠశాల ప్రధానోపాధ్యాయులగు శ్రీయుత తాతయ్యగారును, అడిక్మేట నాయకులు భాగ్యరెడ్డివర్మగారును శ్రద్ధవహించి పనిచేసిరి.

ఉపాధ్యాయుల సభ

ఈ అమర్దాదు నెల ౯, ౧౦, ౧౧ తేదీలయందు నల్లగొండ ఉపాధ్యాయుల సభ మొదటి సారి విద్యాశాఖ సహాయ తనిఖీదారు మౌల్వీ మహమ్మదు అబ్దుల్ అజీజుఖాన్ సా॥ బి ఏ అధ్యక్షతక్రింద జరుగును

న్యాయమూర్తి

నవాబు నిజాం యారుజంగ్ బహాదురుగారి యుద్యోగకాల పరిమితి మరియొక సంవత్సరము పెంచబడినది

గోలకొండపత్రికా సంపాదకు

వీరు న్యాయవాదవృత్తి యందలి వివరములను తెలుసుకొనుటకు బ్రాంచీలయందు బ్రత్యేకంగా ఇందుకొరకు సూచింపబడిన ఏర్పాటులు చేయబడలేదు కనుక సోదరప్రచారులు గమనించ ప్రార్థితులు

రెసిడెంటుగారు

రెసిడెంటుగారు క్రాంఫుగారు సోమవారము సాయంత్రము మహారాజా బహాద్దురుగారిని దర్శించిరి.

నూతనాభిషేకము

సుమారు ఒక సంవత్సరమున్నరనుండి ప్రచారములో నున్నది విచారించబడుచున్న వైద్యాధికారి మునిసిపల్ ఈ నెల ౧౫ న తేదీన తీర్పు చెప్పబడును

మృగశిర

నిన్న రాత్రి ౯-౧౯ గంటలకు ప్రవేశించినది ఆ సమయమునుండి ౧౦ గంటలవరకు వర్షమునకు వాతావరణమునందు మార్పు కలిగినది. ఈ సంవత్సరము వర్షము చక్కగా కురియునని తలంచుచున్నాము.

అఫ్జలుల్ ముల్కు పని

కర్నలు అఫ్సరుల్ ముల్కు బహాదురు జెండా షామియానా గత శుక్రవారమునాడు ఉపకరింపజేసిరి ఆమునకు శరీరారోగ్యము తెలియకుండా చింతిల్లుచున్నాము

ఆర్కియాలాజీ

నవాబు హైదర్‌నవాజ్‌జంగు బహాదురుగారును, విద్యాశాఖాధ్యక్షులగు నవాబు మసూదుజంగు బహాదురుగారు గురువారమునాడు బొంబాయి చేరియున్నారు.

పంపతిసంఘముల సభ

ఈ ప్రస్తుత సమావేశము అమర్దాదు నెల ౬, ౭ తేదీలయందు దక్షిణోద్ధరణ వాణిజ్య పత్రికల కార్యాధ్యక్షులగు వి ఏ కొలిన్సు బి. సి. యస్ గారి ఆధ్యక్ష్యమున జరుగును సభ జరుగుకాలము ఉదయము ౧౧-౪౦ మొదలు ౧౨-౪౦ వరకును, సాయంత్రము ౩ మొదలు ౬ వరకును ఎల్లరువిచ్చేయ ప్రార్థితులు.

వెంకటరామారెడ్డి కొత్వాలు

అధ్యక్ష సంఘాధ్యక్షుడు

గోలకొండ పత్రిక
ప్రభవనామ సంవత్సర జ్యేష్ఠ శు॥ ౯
బుధవారము

భూపరిపాలనము

మాపత్రికయొక్క యెనిమిదవ సంచికయందు నిజాంరాష్ట్ర పరిపాలనము గూర్చి ముఖ్యవిషయములు పాఠక మహాశయులకు నివేదించి యుంటిమి. ఇక తదంగముల గూర్చి విశదీకరించుచున్నాము.

భూమ్యాదాయము ౧౩౩౯ సంవత్సరమున రాజా ఫతేనవాజు వంత్ బహాదుర్ కొంతకాలము మంత్రిగా నుండిరి. పిమ్మట శ్రీ నిజాం ప్రభువుగారి ఫర్మాను సారము నవాబు తిలావత్ జంగ్ బహాదుర్ మంత్రిగా నియోజితులయిరి ఈ సంవత్సరమున మొత్తమాదాయము ౫౫౧౪ లక్షలు గత వత్సరముకన్న ౧౦. ౧౪ లక్షలు పెరిగినది రైయ్యతువారి పద్ధతియందు సివాయి జమాబంది కలుపుకొని రెండుకోట్లన్నరకు మించి యుండెను, కాని అయిదులక్షల పైనున్న మొత్తము వసూలు కానులేదు. తెలంగాణ ప్రాంతమునందే హెచ్చు మొత్తము బాకీ పడియున్నది

బందోబస్తు భూమ్యాదాయ శాఖామంత్రియగు నవాబు ఫసీజంగు బహాదుర్ బందోబస్తు కమిష్నర్ కార్యము నాలుగు నెలలు నిర్వహించిరి. పిమ్మట ప్రభువుగారి ఫర్మాను సారము ఇరువురు ప్రాంతాధికారులు (సదర్ నాజిములు) నియోజితులయిరి. వారే యీకార్యము నెరవేర్చిరి. వరంగల్లు డివిజన్ యందు నూతన బందోబస్తు (పైమాయిషు) కాని, వర్గీకరణముకాని, జరుగలేదు. హైద్రాబాదు డివిజన్ యందు ౨౫౩ గ్రామముల క్రొత్తగ బందోబస్తును, ౩౧ గ్రామముల వర్గీకరణమును జరిగినది హైద్రాబాదు డివిజనునందు ౭౦౩ గ్రామముల రివిజన్ జరిగినది. వరంగల్లు డివిజన్ నందు ౨౫౧ గ్రామముల రివిజన్ చేయబడినది. క్రొత్త పన్నులు ౬౩౫ గ్రామముల యందు ప్రవేశ పెట్టబడినవి. ఇందువలన నాలుగులక్షలన్నర ఆదాయము హెచ్చినది.

ఇనాం సుమారు నాలుగు మాసముల కాలము భూమ్యాదాయ శాఖా కార్యదర్శిగారే యీపని జూచిరి పిమ్మట ఫర్మాను ప్రకారము నవాబు రహీమ్ యారుజంగు బహాదురు అధ్యక్షులు (నాజిం) గ నియోజితులయిరి. ఏబది రెండువేలన్నర రూపాయాల యినాములు బహాలు చేయబడినవి. ముప్పదివేల మొత్తముగలవి ఖాల్సాలో చేర్చుకొన బడినవి.

అబ్కారీ నివేదికా కాలమున నవాబు లతీఫుద్యార్ జంగు బహాదుర్ అధ్యక్షులుగా నుండిరి కల్లు, ఇప్పపువ్వు, గంజాయి, నల్లమందు మొదలగు నిషావస్తువుల వలని ఆదాయము ఒక కోటిన్నరపైన నుండెను గత వత్సరముకన్న యెనిమిది లక్షలన్నర రాబడి హెచ్చినది ఇందునుండి జాగీర్దారులకును, బ్రిటిష్ కంటోన్మెంటులకును, ఇచ్చు మొత్తము పోగా ఒకకోటిన్నర ఆదాయము వచ్చినట్లు అంచనా వేయబడినది. ఈశాఖా వ్యయముకూడ నీసంవత్సరము తగ్గినది

అటవి నవాబు హామిద్‌యారు జంగు బహాదుర్ యీశాఖాధ్యక్షులుగా నుండిరి. అటవీప్రదేశము ౯౫౫౭ చదరపు మైళ్లు. ఈసంవత్సరమున కొట్టనఅడవి ౨౧౪ ౫౧ చదరపు మైళ్లు అటవీశాఖవారు ౧౭౪ అటవీప్రదేశముల తనఖీ చేసిరి ఇండియా సర్వే పార్టీవారు కరీంనగరము జిల్లా జగ్త్యాల రేంజి సర్వే చేసిరి. ఆదాయమునందు నూటికి ౧౯. ౮ హెచ్చినది. వ్యయము నూటికి ౧౧.౬ తగ్గినది.

సుంకములు రాజా ఇందరు కరణ్ బహాదుర్ యీశాఖాధ్యక్షులుగ నుండిరి. సరఫుఖానువారు నూటికి ౬.౫ చొప్పున యిచ్చిన మొత్తకలసి మొత్తమాదాయము ఒకకోటిపైన యుండెను. గత సంవత్సరముకన్న రాబడి తగ్గినది. దీనికి కాలమనుకూలము లేనందున వ్యాపారము మందగించుటయని సూచింప బడినది

వాణిజ్య స్టేటులు మౌల్వీగులాం గౌసుఖాన్ సా॥ యీశాఖాధ్యక్షులుగ నుండిరి. ఈ శాఖాధీనమున ౧౯౭ స్టేషనులుండెను. ఆదాయము మున్నూర్ లక్షలపైన నుండెను. వ్యయము ౨౩౬. లక్షలపైన గలదు.

బావుల క్రింది సాగుబడి నివేదికా సంవత్సరమున ౧౮౫౧ బావులు కూడిపోయినవి. నూతన బావులచే సేద్యము చేయబడిన భూమి ౧౪౧౬ ఎకరములు

మొత్తము పైననివేదిక అభివృద్ధికరముగనేగన్పట్టు చున్నది శాఖాధ్యక్షులందఱు సమర్థులే నియమింప బడియుండిరి. వారు ప్రభుత్వ కోశమునకు లోటురాకుండ, ప్రజలకు యిబ్బంది కలుగకుండ తమవిధ్యుక్త ధర్మములు నెరవేర్చిరి. మంత్రులగు రాజా ఫతే నవాజు వంతు బహాదురుగారు వయోవృద్ధులయినను, ప్రభుత్వ కార్యములు నెరవేర్చుటయందు కొఱత గలిగించలేదు. ఇందుకు వారెంతయు ప్రశంస నీయులు అయినను పరి పాలనమునందు కొన్ని లోపములు లేకపోలేదు ముఖ్యముగా ఈ భూపరిపాలనాశాఖలయందు లంచములు తీసికొను విషయమున మహాఘనత వహించిన శ్రీనిజాం ప్రభువుగారు దయచేసిన ఫర్మానుననుసరించి అవసరమైన కట్టుదిట్టములు చేయుచుండవలెను మామూళ్లనియు, మాక్కుదారీలనియు, మరి యేమేవో పేర్లతో యుద్యోగులు ద్రవ్యమును తన ఆధీనమున నున్న యుద్యోగుల నుండి వసూలుచేయును, కాని చిట్ట చివరకు రైతుల పైననే ఆభారము వేయబడుచున్నది. వారు దినదినము బీదలగుచున్నారు. పంటలు ఫలించుట లేదు. అందువలన సాహుకారులు అప్పులిచ్చుట లేదు. ఇన్ని వారికి తోడ్పడినపుడు వారి స్థితియెట్లుండునో వేరుగ వచింప వలయునా?

మద్యపాన నిషేధము గూర్చి ప్రభుత్వమువారు దర్క్య గైకొనినట్లు దోచదు. దయామయులగు మన ప్రభుత్వమువారు బ్రిటిష్ ప్రభుత్వా దర్శమునే నిడికొని యున్నారు. గత పది సంవత్సరముల అబ్కారీ ఆదాయమును, ఈ సంవత్సరా దాయముతో పోల్చి చూచిన యెంతయో హెచ్చినట్లు గన్పట్టును. పదార్థము వెల హెచ్చిన యుపయోగించు వారల సంఖ్య తగ్గునను అర్థశాస్త్ర సూత్రమీమత్తు పదార్థమునకు కన్పట్టయించదు. అబ్కారీ ఆదాయము హెచ్చినట్లు త్రాగుబోతుల సంఖ్యకూడ పెరుగుచున్నది. పూర్వము మన రాష్ట్రమున రెండు తాలుకాల కొక న్యాయస్థానముండెను. ఇప్పుడు ప్రతి తాలూకాకొక మున్సిఫ్ కోర్టుండుటకు ఈ మధుపానమొక కారణమగుచు

చెప్పుటలో సందియము లేదు. పూర్వము ప్రభుత్వమువారు ప్రజలు సారాయి తయారు చేయుచున్న త్రాగుడు హెచ్చునని చెప్పి సారాయి తయారు చేయుట తమ హస్తగతము చేసికొనిరి. అప్పటికన్న యిప్పుడు సారాయి విక్రయము తగ్గినదని చెప్పగలరా? సంఘ సంస్కార సభ ప్రతిసారి మద్యపాన నిషేధము గూర్చి తీర్మానించు చున్నది. అయినను ప్రభుత్వమువారు గమనించు చున్నట్లు తోచుట లేదు. ముస్తాజరులు ఒకరిపైన నొకరు ఎక్కువ వేలము పాటలుపాడి వ్యాపారమును సాగించుచున్నారు.

వార్తలు మేజరీ యిన పిమ్మట వార్తసు శాఖను జెంచుట అనవసరముగ గన్పట్టు చున్నది. వ్యవహారములు చక్కబెట్టుకొన యోగ్యత గలిగినచో వెంటనే తిరిగి యిచ్చి వేసినవార్తసు శాఖకు అనవసరమయిన భారము తప్పును.

బందోబస్తు శాఖవారు రివిజను సందర్భమున పన్నులు రూపాయికి యెనిమిది అణాల వఱకు హెచ్చించు చున్నారు. దీనిని యూతగాకొని గ్రామాధికారులు రైతులవద్దనుండి మరికొంత హెచ్చు వసూలు జేయుచున్నారు. భూమి సత్వ మనుసరించి పన్ను హెచ్చు తగ్గుదలలు చేయుటకై రయ్యతువారీ పద్ధతి ప్రవేశ పెట్టబడినది. అయినను ఆసూత్రము ను మఱచినందుంచక రివిజను జరుగునపుడు పన్ను హెచ్చించు సూత్రమే అమలు జరుగుచున్నది. రయ్యతువారీ పద్ధతియందు తగ్గించుటకు అవకాశము గలదనియు, ఈసుగుణములు పర్మినెంటు సెటిల్మెంటు (దవామిబందోబస్తు) నందు లేవనియు రయ్యతువారీపద్ధతి ప్రవేశ పెట్టిన వారు పొగడి యుండిరికదా! ఇంకొక విషయము. రివిజను కొఱకు పోవు బందోబస్తు యుద్యోగులు స్వల్ప పన్నులు ఎటుగట్టినవారనియు, నీటివసతులు మార్చినవనియు, యేమేమో చెప్పి రైతులనుండి సర్కారీ పన్నుకు నాలుగణాల వంతున నిచ్చట్లు తాము వసూలు చేసికొనుచున్నారన్న వదంతులు గలవు. ఇందెంత వరకు సత్యముగలదో సూక్ష్మ చారుల ద్వారా విచారించి శిక్షార్హులగు వారిని దండించుట యుక్తము.

కనుక ప్రస్తుతము నియమింపబడిన మంత్రులగు కల్నల్ సెరిపిక్సు ట్రెంచ్ గారు పై విషయములగూర్చి శ్రద్ధవహించుట క్షేమసూచకము. వారు తమ కష్టములు బాపెదరని రైతులు ఆశగొని యున్నారు. విద్యాశూన్యులు గనుక వారు బహిరంగముగ తమదుస్థితి వెల్లడించుకొనుట లేదు. అధికారులు తమను నాశన మొనర్చెదరని కూడ యేవిషయము వెలిబుచ్చుటకు వెనుకంజవేయుచుండుట సహజము కనుక శాఖామంత్రులు రైతుల దుస్థితి బాపెదరని నమ్ముచున్నాము. ఏలయని రైతుల రక్షించుట ప్రభుత్వము ధర్మము గదా!

పరీక్షా ఫలితములు

హైద్రాబాదు స్కూల్ లీవింగు పరీక్షా ఫలితములు గత సంచికయందు ముద్రింపబడెను. పరీక్షలో కూర్చునిన వారి సంఖ్య ౩౨౫. అందు కృతార్థులైన వారు ౨౭౦. అనగా నూటికి ౭౫గురు వంతున పరీక్షులైన వారు. ఈఫలితములు పరీక్షాధికార వర్గము యొక్క యుదారతను ప్రకటించు చున్నవి. ఇదేపరీక్ష మద్రాసు యూనివర్సిటీలో జరుగు చున్నది గదా. నూటికి ౪౦గురు వంతున నైన నెన్నడును పరీక్షలందు విద్యార్థులు కృతార్థులై యుండలేదు. అచ్చట పరీక్షలో నెందఱిని తప్పగొట్టిన నంత ప్రశస్థి యూనివర్సిటీకి కలుగునని భావించెదరు వారు. ఇచ్చటి విద్యార్థులు కృత కృత్యులు. పరీక్షాధికారి వర్గమిూ సందర్భమున ప్రశంసార్హులైనది.

వార్తలు

మహాత్ముని ఆరోగ్యము

జూను నెల ౧౭వ తేది మహాత్ముడు నంది కొండలనుండి బెంగుళూరు చేరెను. అచటకుమార పార్కునందు నివాస మేర్పరచుకొని యున్నాడు. ఇంకను సంపూర్ణారోగ్యము కలుగ లేదు గాన మహాత్ముడు మైసూరు మహారాజావారి జన్మోత్సవమునందు పాల్గొనుట లేదు. అస్పృశ్యులును, చిక్కబళ్ళాపుర ప్రజలును సన్మాన పత్రములను సమర్పించిరి. మహాత్మునకు ఖద్దరు ధరించవలయునని వారిని కోరెను. డాక్టర్లు పరీక్షించి ఇంక విశ్రాంతి అవసరమనియు, ఇపుడు ఆరోగ్యముగనేయున్నాడనియు, అభిప్రాయ పడిరి.

ఆంధ్ర విశ్వ విద్యాలయము

ప్రోచాన్సెలరుగు శ్రీబొబ్బిలి మహారాజాగారు కీర్తి శేషులగుటచే వారి స్థానే పిఠాపురం మహారాజాగారు నియమింపబడిరి.

అబ్దుల్ రషీదు

కీ. శే. శ్రద్ధానంద స్వామిగారి హత్య గావించిన అబ్దుల్ రషీదుకు హైకోర్టువారు ఫీలుచేసి కొనినను ఉరిశిక్ష తప్పలేదు. ఇపుడు అతని వకీలు లండనునందలి ప్రివికౌన్సిలునందు అప్పీలుచేయుటకు ప్రయత్నము చేయు యున్నాడు. అచటి తీర్పు వెలువడు వఱకు రషీదుకు ఉరిశిక్ష వేయకూడదని నరుఖాస్తు పెట్టబడినది.

అకాలీ నాయకుని విడుదల

స్వర్ణదేవాలయ తాళపుచేతుల తగాదాలో మొదట అరెస్టు కాబడిన సర్దారు ఖరకుసింగుగారు జూనునెల ౧౬వ తేది విడుదల చేయబడిరి. సియాల్కోట, అమృతసరము పురపాలక సంఘములు వారికి సన్మాన పత్రములు సమర్పించుటకై తీర్మానించెదరు. వారీ దిగువ సందేశ మొసంగిరి.—

„హిందువులు, సిక్కులు, ముసల్మానులారా! మీ అభిప్రాయ భేదములను పోనాడుకొని ఏకముగుడు. ఏలన ఏకమత్యము లేనిది స్వరాజ్యము సంపాదించుట దుర్లభము.”

బక్రీదుపండుగ

ఈపండుగ శాంతముగ జరుగుటకు ఢిల్లీ, లాహోరు నగరముల యందు అధికారులు ప్రయత్నములు చేయుచు మిగులజాగరూకులై మెలంగుచున్నారు.

నాగపూరు సత్యాగ్రహము

నగర కాంగ్రెసు సంఘమువారీ సత్యాగ్రహమును నడపుటకు తీర్మానించి యున్నారు. ఉపసంఘము స్థాపింప బడినది. మెజిస్ట్రేటు జోషీగారు సత్యాగ్రహ నాయకుడగు అవారిగారికి రెండుసంవత్సరముల కఠిన శిక్షవిధించిరి. ఇతర నేరములకు విడి విడిగా ఒకొక సంవత్సరము శిక్షనొసంగ బడినది. మొత్తము పైన అవారీగారు నాలుగు సంవత్సరముల కఠినశిక్షకు పాత్రులయిరి.

గిరిగారి యుపన్యాసము

జెనీవానందు జరుగుచున్న కార్మిక సభయందు భారత దేశ ప్రతినిధియగు గిరిగారు భారత కార్మికులగూర్చి ఇటులపలికిరి:—

కార్మికులకు కూలిసక్రమముగ నొసంగబడదు. రైల్వే కర్మాగారములయందు ౧౦ గంటలు మొదలుకొని ౧౬ గంటలవరకు పనిచేయించెదరు. రోగముల భీమా విషయమున వ్యవస్థ యుండున్నది. ఇండియా దారితెసమునా లేమియు తీర్పు చేయజాలకున్నారు. ప్రభుత్వమువారు కార్మికులు యజమానుల మధ్య తగాదాలు కలిగిన వానిని అణచివేయుదురు.

హైదరాబాదు

బజారు ధరలు.

సాహుకారు లక్ష్మీనర్సయ్యగారు,
వర్తకులు [illegible] హైదరాబాదు.

ధరలన్నియు హాలీలు.
పల్లా — ౧౨౦ శేర్ల తూకం
సేరు—౮౦ తులములు.

(జ్యేష్ఠ శు॥ ౯)	ధరలు.
పెద్ద కందిపప్పు	రు॥ ౩౧ ౦ ౦
చిన్న కందిపప్పు కొత్తవి	౩౦ ౦ ౦
నాజూకు దొడ్డబియ్యము	౨౫—౨౬ వరకు
కొంకణ దొడ్డబియ్యము	౨౯—౩౦ వరకు
ములాయిమ్ పలుకు చిన్నవి	౨౯ ౯ ౦
దేవకన్న బియ్యము	౨౬—౨౮ వరకు
గజ్వేలు బియ్యము	౨౪—౨౫ ,,
కిశోరిబియ్యము	౪౦—౫౨ ,,
జిరా సాంబబియ్యము	౨౯—౩౦ ,,
రాయచూరు సాగరాలు సాంబ	౨౭ ,,
సన్న మిరపి	౯౧—౧౦౦ ,,
అనప పప్పు	౧౭ ౦ ౦
మినుములు	౧౪ ౧౦ ౦
శనగలు కొత్తవి	౨౦ ౧౨ ౦
అనుములు	౧౬ ౦ ౦
పుస్సి గోధుమలు కొత్తవి	౨౬ ౧ ౦
శరబతి గోధుమలు	౨౫ ౦ ౦
బన్సి గోధుమలు	౩౦ ౦ ౦
మక్కా గోధుమలు	౨౦ ౧ ౦
జాలియ గోధుమలు	౨౬ ౭ ౦
పచ్చజొన్నలు	౧౮ ౦ ౦
ఉల్లిగడ్డ	౯—౧౧ వరకు
నువ్వులు తెల్లవి	౪౨ ౧ ౦
పెసలు నల్లవి	౨౨ ౦ ౦
గడ్డినువ్వులు	౨౯ ౦ ౦
తెల్లవులవలు	౧౮ ౦ ౦
నల్లవులవలు	౧౩ ౭ ౦
పసుపు	౨౫ ౦ ౦
బెల్లము కొత్తవి	౨౭ ౦ ౦
[illegible] కొత్తవి	౨౩ ౧౨ ౦
ఆముదాలు	౨౧ ౦ ౦
[illegible] కొత్తవి	౧౯—౨౧ వరకు
సెనగలు	౨౦ ౭ ౦
[illegible] శేరు ౧౬	౩ ౧ ౦
[illegible] శేరు ౧౨	౬ ౦ ౦
ధనియాలు శేరు ౧౫	౯ ౦ ౦
మంచినూనె శేరు ౧౪	౪ ౧౨ ౦
ఎల్లిగడ్డ శేరు ౧౨	౮ ౦ ౦
నెయ్యి [illegible] శేరు	౬౬ ౦ ౦
నెయ్యి [illegible] శేరు	౮౦ ౦ ౦
అల్లం శేరు ౧౨	౮ ౦ ౦
వెండి తులం ౧౧౦	
బంగారు తులమునకు ౨౬	
మారకం [illegible]	
నోట్లు	౧౪ ౧౮ ౦
హాలిసిక్కా	౧౪ ౧౮ ౦

రెడ్డి బోర్డింగునకు విరాళములు

చెల్లించినవారు

(౧) వీరవోలు రామచంద్రారెడ్డిగారు రు ౫౦
వెంకట్రావుపల్లె
(౨) కొల్వ రామారెడ్డిగారు నవ్వాబుపేట ,, ౩౦
(౩) కటంగూరు సీతారామరెడ్డిగారు ,, ౧౦
శిరిసేడు

మొత్తము ౯౦

వాగ్దత్తములు

(౧) మారాడి రంగారెడ్డిగారు దే॥ మల్యాల రు ౨౫
(౨) మారాడి వెంకటరెడ్డిగారు ,, మద్దిపల్లి గూడెము ౨౫
(౩) ,, రాఘవరెడ్డిగారు ,, ౧౫
(౪) ,, తిరుపతిరెడ్డిగారు ,, ౧౫
(౫) ,, రామచంద్రారెడ్డి ,, ,, ౧౫
(౬) ,, గోపాలరెడ్డి ,, ,, ౧౦
(౭) తాటిపల్లి పాపయ్య సాహు మద్దిపల్లిగూడెము ౧౦
(౮) కటంగూరు శివపతిరెడ్డి, రంగారెడ్డి, రాఘవరెడ్డిగార్లు, దే॥ రాచపల్లి ౧౫
(౯) పొన్నాల రామిరెడ్డిగారు తిరుమలాపురము ౧౦

మొత్తము ౧౪౫

రెడ్డి బోర్డింగునకు తోడ్పడిన పై మహాదాతలు [illegible] తెలియు ప్రశంసనీయులు సంఘాభిమానులు పై వారివలె తోడ్పడ ప్రార్థితులు

కార్యదర్శి రెడ్డి బోర్డింగు

రాష్ట్రీయ వార్తలు

ఆలంపూరు

(స్వకీయ విలేఖరి)

ఉరుసు

[illegible] తారీఖున ఆలంపూరులో ఉరుసు జరిగెను. ఈ ఉరుసు మహమ్మదీయుల సంబంధమైనదైనను హిందువులకును గూడ సాంకర్యమున్నది. ఈయురుసు ప్రసిద్ధమైన బాలబ్రహ్మేశ్వరుని దేవాలయములో జరుగును, దీని కారణము విచారించి చెప్పెదను. బహుకాలముక్రిందట ఆలంపూరులో నొక హిందూసన్యాసి యుండెను. [illegible] మహిమచే హిందువుల కతనియందు ప్రీతి కలిగియుండెను. ముసల్మానులతని [illegible] వానినిగా పరిగణించిరి. [illegible] కాలమందతని మహాత్మ్యము [illegible] హిందువులతని సమాధి [illegible] గోరిరి. దీనిపై తగవు [illegible] ముసల్మానులు సాధువు [illegible] హిందువులు మొండెమును [illegible].

ఆ మొండెమునకు ముసల్మానులు బ్రహ్మేశ్వరుని దేవాలయ ప్రాకారమునందే గోరీకట్టిరి. దానికే ప్రతియేటా ఉరుసు జరుగుచున్నది. ఈ సంవత్సరము ఈయురుసు [illegible] జరిగెను. అచ్చట [illegible] కలహించుటచే పోలీసువారు [illegible] వారిలో [illegible] పోలీసులు [illegible] కొందరును [illegible] గాయములతో నున్నారని వినికిడి.

శ్రీ శేషాద్రి, రమణ కవులు

పై కవులలో శ్రీ శేషాచార్యులుగారు ఆలంపూరులో ౪ — ౫ దినములుండి అచ్చట నుమారు ౫౦ శాసనములు తీసుకొనియున్నారు. ఇచ్చటయింకను వారికితీయనిలేకొని శాసనములు కొన్నియున్నవి ఈ ప్రసిద్ధక్షేత్రము బహుపురాతనమైనది. దక్షిణకాశియని ప్రసిద్ధిగాంచినది. దీనివిషయమై అర్థశాఖవారు ముఖ్యముగా [illegible] వహించి యుండిన బాగుండును.

ఆచార్యులవారు పిమ్మట ఆలంపూరు తాలూకాలోని ఇటికెలపాడు అను గ్రామమందొక శాసనమును, ప్రాగటూరు అను గ్రామమందొక శాసనమును సంపాదించి యున్నారు. ఈ రెండును చాల పురాతనమైనవట. పిమ్మట వీరు గద్వాల సంస్థానములోని [illegible] దూరను [illegible] మమందలి శాసనములను తీసికొనిపోయిరి. ఈ శాసనములు చరిత్ర కత్యంతమైన విలువనియు గలవని నమ్ముచున్నారు. ఇందు బుద్ధ విగ్రహములు సుమారు రెండడుగుల యెత్తువి కలవు. ఈస్థలమందు పురాతనమైన శాసనములున్నవి. కాని సంస్థానమువారు శ్రద్ధవహించనిచే నొక శాసనముచుట్టు నాగజెముడు పుట్టలును పెరిగి యున్నవి. ఒక శాసనము బాటలో పడి యున్నది. ఒకటి చెరువు తూముపై సిడిరాయిగా ఉందోబస్తు చేయుచున్నది. ఒకటి [illegible] మంటపము వలలో నున్నది. ఒకటి తలకిందై తోకమాత్రము మిగిలి బావియొక్క గోడలో తక్కిన రాళ్లతో కలిసి కట్టడమున కేర్పడి యున్నది. ఇంకెన్ని గ్రామముల మందు కానియున్నవో [illegible] యొకొక పాపమా బుద్ధి విగ్రహము తెలిసినదగుటచే ఆగ్రామమందు గర్వించి బలసిన వారిచెల్లను తిట్టునప్పుడు [illegible] ములందు ఎప్రూరూరు బయటి దేవళ్లకలెనున్నాడనీ [illegible] వాడుక. [illegible] స్థలమందు త్రవ్వకములు (Excavations) జరిగిన చో చాల [illegible] వెల్లడయి [illegible] నిశ్చయము ఈ ప్రాంతము [illegible] పరిశోధన చేయ [illegible] సిన స్థలములు గలవు. ఇంకొకచోట యెప్పుడు [illegible] అనిపించుచున్నది. వీరిట్టి యుత్తమ కార్యములు చేయు చున్న [illegible] ధన్యవాదము [illegible].

గోదావరి వాచనాలయము. [illegible]

ఆంధ్ర మహాశయులారా!,

ఈ వాచనాలయము యొక్క తృతీయ వార్షికోత్సవము ప్రభవ సంవత్సర జ్యేష్ఠ శు॥ ౧౧ (౪—౯—౩౬ ఫసలీ ౧౦—౬—౨౭) శుక్రవారము నాడు జరుపబడును. [illegible] ఆంధ్ర భాషాభిమానులు [illegible] తెలుగు బంధుమిత్ర పరివార సహితముగా [illegible] దయచేయ ప్రార్థితులు

ఇట్లు,
[illegible] రాజన్న
కార్యదర్శి

కావలయును.

[illegible] రామదాసు గల్లాద్దూకాణం, చేరూరు పల్లిప్రదేశమునకు గల్లాఅమ్మ [illegible] కావలయును, వేతనం [illegible] రూపాయలు [illegible] గలము.

కొండిబండ.

(ఒక విలేఖరి)

౧౩-౯-౩౯. తేదిన హుజూరాబాదు నగరు తాలూకాలో చేరిన కొండిబండ గ్రామ శ్రీ సీతారామ గ్రంథాలయ తృతీయ వార్షికోత్సవము జరుపబడెను. సభకు గ్రామస్థులును పరిసరములగు గ్రామవాసులును కలసి మొత్తము ౧౦౦ మంది జనులు విచ్చేసియుండిరి.

ఇదేరోజున యీ గ్రామవాసులును భాషాభిమానులును గ్రంథాలయోపాధ్యక్షులునగు శ్రీ నారపరాజు వేంకట రామనరసింహారావు దేశముఖుగారు వార్షికోత్సవమునకు యితర గ్రామములనుండి దయచేసిన మహాశయులందరికి తమయింటనే సత్రము పద్ధతులపై భోజనసదుపాయ మేర్పాటుచేసిరి. సభ సుమారు ౪॥ గంటలకు ప్రారంభమయ్యెను. ప్రథమమున బ్ర॥ శ్రీ జానాముల వేంకట నారాయణగారిచే దైవప్రార్థన జరుపబడెను. కార్యదర్శి మ॥ రా॥ రా॥ బోయినపల్లి వేంకటరామారావు వకీలు హైకోర్టుగారు అధ్యక్షత పదవి నంగీకరించుచు తమ అగ్రాసనోపన్యాసమిచ్చిరి. కార్యదర్శి నివేదిక కొన్ని ఇతర కార్యములను కొరకు ఆంగీకరించుటచే సిద్ధపరచనందున చదువబడలేదు. శ్రీ చందాల కేశవదాసు అష్టావధానిగారు గ్రంథాలయముల నిర్మాణములను వానిఅభివృద్ధికగు మార్గములను గూర్చి యుపన్యసించిరి.

తదుపరి బ్ర॥ శ్రీ॥ జానాముల వేంకట నారాయణగారు స్వరచిత పద్యములు చదివిరి. అటుతర్వాత అధ్యక్షులుగారు ఉపన్యాసకుల ఉపన్యాసముల క్రోడీకరించుచు గ్రంథాలయ స్థాపకు కార్యదర్శిగారి అకాల మరణమును గూర్చి విచారము సూచించుచు సుమారు గంటకాలము నరస వ్యవహారముగా ఉపన్యసించిరి. కృతజ్ఞతా వందనముల పిదప సభ సుమారు ౭॥ గంటలకు ముగింపబడెను. బ్ర॥ శ్రీ॥ జానాముల వేంకట నారాయణగారిచే హరికథ గావింపబడెను.

కరీంనగరము

సుమారొక మాసమునుండి పురమునందు శ్రీ రామ దుర్గజయంటరీకల్ కంపినీవారు నాటక ప్రదర్శనము గావించుచున్నారు. స్థానికులేకాక స్థానేతరులుగూడా ఇట్టి నాటక ప్రదర్శన వీక్షణా కుతూహలులై ప్రతి ఆటకేయి వచ్చుచున్నారు. ఈ కంపినీ వారిదివరకు భాగవతములోని పితృదాయక నాటకములనే ప్రదర్శించిరి.

బ్ర॥ ౨౨ తేది నుండి ౧౫-౯-౩౯ ఘన్లివాటి రాత్రి శ్రీ సంపూర్ణ రామాయణ నాటకమును సకలజనాహ్లాదకరముగా ప్రదర్శనము గావించిరి. ఇందలి ప్రతిపాత్రధారి తమ తమ శక్తి సామర్థ్యములను వినియోగపరిచి ప్రేక్షకుల మెప్పుకు పాత్రులైరి. ముఖ్యముగా శ్రీరామాంజనేయుల పాత్రధారులు ప్రశంసనీయులు. శ్రీరామ పాత్రధారి నాటకరంగ సాంప్రదాయములను చక్కగా నెరిగినవారు. వీరిభావ ప్రకటనము ఘనుడదగినది.

(ఒక పురవాసి)

మహాదేవపురం.

(స్వకీయ విలేఖరి)

రాకపోకలు

౨౯-౨ తేది, వారము దినములక్రింద నిప్పురము లో గలపొంగల గడచిన చెన్న పట్టణమునుండి వెడలిన బద్మాషుల కమిటీయే కాబోలునని సిరించన పోలీసు సుప్రెంటెండెంటుగారు తమ గ్యాంగుతో వచ్చి స్థానిక పోలీసు వారి సహా గోదావరి ఇరుప్రక్కల దారులుగల వొడ్లెడల కొవిలికాచిరి. ఆ రోజులసలిట చూచివిపలమనో రక్షులయి తమ తమ స్థానములలో నెన్ననే చేరిరి.

జిల్లాధికారిగారు ఈ తాలూకాధికారితోను శ్రీయుత మత్యం రావుగద్ దేశముఖుగారితోను నిన్న (౨౫-౮-౩౯) ౧౦ గంటల కుదయమున యంత్రశకటములపై ఇచ్చటచేరి కాళేశ్వరం మేగిరి.

కరిణము పదేండ్లచే నెక్కువసుంకము గైకొనబడుచున్నదని సూరవరం సైతులు మొర పెట్టుకొనగా వారి విజ్ఞాపన పత్రముపై డివిజన్ ఆఫీసరుగారికి నేడు గావచ్చి తహాకీఖాతు చేయుటకై వ్రాసినట్లు వినుచున్నాము.

స్థానిక వైద్యశాలకు వర్ధించిరి ఇకమందులు చేరునని నమ్మకము.

గ్రామములో రోడ్డుబాగు చేయించుటకై (౫౦౦) రు లను ఆదివరాకాపేసినట్లు తెలియుచున్నది. నిజమెంతో తెలియదు నిశ్చయమేమైన పురవాసులు ఇది కాళి షేకము పట్టిన వారగుదురని చెప్పవచ్చును.

సంక్రాంతివాని బావులలో నురుగచుంటోము, శ్రీవారింక ఇపుడే యగుటయు, నెవరు జవిన తీరగా క్షను తాకిన్లైన దనుటలో సందేహమేమి? అభావుల లో పూడిక తీయించుదురనను, బాగుగా చుట్టుగోడను గచ్చు చేయించుట కొజ్ఞ ఇచ్చినట్లు వినుచున్నాము. వానితో సహా నోరుకలని ఇందువులకై నాటికడ హమాలు నిర్మించిన బాగుగానుండునని తెలుసుకొనుచున్నాము.

నవ దేశముఖుగారు

ఇటీవల శ్రీవారి పర్యటనములో పాల్గొనుచు తిమఘన కార్యముల యందు దృష్టినుంచుచు, వెలమ బోర్డింగు మఱపకుంట స్థాపనముయు, ఇచటి వెలమ వీరుల బిడ్డల కరీంనగరం వెలమ బోర్డింగులో చేరుటకై ప్రోత్సహించిరి. వీరివరకు రోజులలో భాగ్యనగరము చేరుచు వార్తలు కరతాళనములగుచున్నవి అట్టి శుభ మహోత్సవమున అభినందనముల నర్పించగల గౌరవ రియాలుకు కేంద్రమగు కార్యదర్శిగారు సుబేదారి నగరి పత్రికలకు పోషకులుగా చేరుటకై మున్ముందుగ వచ్చునని సలహా నిచ్చుచున్నాము.

స్త్రీ ధైర్యము

„సంజనియూధంబు దోచుచున్నట్టు జొచ్చెన్”

అనువచనాని కీ క్రిందివార్త విషయములో సార్థకమగుటలో యుక్తమేమి? ఒక స్త్రీ నాపురమంటమునండి కాళేశ్వరము బండిపై రెండ ఇద్దరి బిడ్డలతో వచ్చుచుండగా తత్పూర్వము మూడు సత్సరములనుండి ౧౦వ భాగ శిక్ష బొంది మలల అదేపని వాల్గు మూసయుల, నుండి యారంభించిన పూర్ణ నివాసవాంఛ సత్రీని సొమ్ము నిమ్మని గద్దించెను. పాపమామె భయపడినదై తన పసిడి బాలికల నొసంగెను. దానిమ్మీదా వెనకాల బిడ్డ లిమ్మనికేకలిడెను. నీటిలోనికిత్రోసెను ఎవరును రారైరి. అపుడామె అంతర్లోకడే కలదు. తనితో ఇదివఱకెవరైనను చేరువారేమని యోచించి తెంపుచేసుకొని వానిపైబడి వాని తనచేతికి కట్టుకొని క్రందపడవేసి బాలుడు తాను ఎన్నిబలగముచే కట్టివేసి బండిలో వేసుకొని సమీపగ్రామమున నే ఈ నిమిత్తమే పోయియుండి కొంచెమయున్న స్థానిక పోలీసు మొహరిరుగారికి ఒప్పగించెను. వాడు కల్లుత్రాగియుంటనొక చెట్టులో నేపట్టుపడుటకు హేతువని వదంతి. కోమని సంపూర్ణ విషయములు మొహరిరుగారడుగ నామె నన్ను పెండ్లికి రమ్మని బలిమిచేసెను. వివాహమయుంటినే రానంటిని అపుడు ఊరిలో నన్ను చెకనుగా గూర్చిండిదని ఇప్పుడేమి చేయగలవని బలిమిని బదిరించి దొంగయని తన బాలికలు నాపైవేసి మీయొద్దకి పట్టుకవచ్చినది అపుడు నేను మత్తుడనుగానుంటిని తెలిసిన్న దొంగను వానినని జవాబుచెప్పెను. అతడు దావులుకొట్టుటలో నిపుణుడని ఇంతకుపూర్వము పొందిన జైలుశిక్ష యనిరి. వ్రాయించబడెను వానిని స్థానిక అమీనాకట్టేకి తెచ్చి నివచ్చిరి ఇట్టి పని స్త్రీ జరుపుట ఆశ్చర్యముగాదా! అబలలు బలలగుట మంచిదో? చెడ్డదో? మనలోకము విచారించుగాక ఇక ముందైన తమ స్త్రీల స్వాతంత్ర్యముల వేరుకొనో ఎంతటి తక్కువ చేయుదురో నుండి కూడగిన దోషమేమి?

నల్లగొండ మూర్యాపేట శాఖలు

ఉన్నత న్యాయాధీశులు

నవాబ్ నసీరుయార్జంగుగారు నవాబ్ నిరాజ్ యారుజంగుగారు

౧ ఆదివారమునాడు పగలు (?) గంటలవేళ సుమారు ఏడాదినుండి జరుగుచున్న ఆదంబు నిగరాని కేసులు విచారింపబడినవి. వకాల్తీ మూకాంమనకో ఆస్వరు బి ఏ వాన్లుయు, శ్రీయుత కొండా వెంకటరంగారెడ్డి ఎం ఏ ఎల్ ఎల్ బి. గార్లును వాదించిరి. మహా సంతోషించిన ప్రభువుగారి ధర్మాను గ్రంథాలయ వార్షికోత్సవ సభలకు పత్రికాపదనియము, ఈ విషయముచే నల్లగొండ జిల్లా మేజిస్ట్రేటుకు సభలు జరుపలవని ఆజ్ఞయిచ్చుటకు అసలు అవకాశమే ఉండదని తీర్మానింపబడినది.

సంపూర్ణమగు తీర్పు ముందు ప్రకటింపబడును.

బుద్ధుని సందేశము

(టి. యల్. వాస్వానిగారు)

"హిందూ మతము"

సర్వ సామాన్యమైన ధర్మము

బౌద్ధ మతము, హిందూమతములో చేరి యున్నది. ఒక కాలమున, జావ, కంబోడియా దేశస్థులు యోగశక్తిగా భావించెడి వారు. హిందూ ధర్మము వలననే బౌద్ధమతమును, మరికొన్ని మతములును, నేటి కాలమునకును పొందియున్నవి. బుద్ధుడు తనమతమును "ఆర్య" మతమని పల్కియున్నారు. పల్కుటయే కాక అద్దాని సేవకూడ చేసియున్నారు. ప్రపంచ జ్ఞానస్వామిను బోధించిన వారు బుద్ధుడే. హిందూ మతమును ఏషియా ఖండము నందంతటను వ్యాపింపజేసినవారు బుద్ధుడే. ఉపనిషత్తుల సారాంశము కాకపోయిన, మహాదుఃఖ ధర్మబోధలను వెల్లడి చేసినవారు గౌతముడే.

బుద్ధుని దివ్యజ్ఞానము

ఒకానొక సమయమున బుద్ధుడు తన శిష్యులకిట్లు బోధించెను. "కొంతకాలము తర్వాత ఒక స్థితి యేర్పడును. అటుపిమ్మట జీవాత్మకు జననమరణము లుండవు. ఆకారము తీర్పడు. ఎంత వరియంతమట్టస్థితి కలుగదో జీవాత్మ ఇల అట్టి స్థిర ప్రపంచమునుండి మోక్షమును పొందుట దుర్లభము"

మహాపురుషులు

పౌర్ణమనాడే బుద్ధుడు దుఃఖనివారణోపాయముకొరకై తనసర్వ సుఖములను విడనాడి, ఇంటినుండి బయలుదేరెను. పౌర్ణమినాడే కాశీ పట్టణమున స్వధర్మమును బోధించెను. నా అభిప్రాయమున బుద్ధుడును ఏసు క్రీస్తును, శ్రీకృష్ణుడును, జావలేరు. ఆత్మశుద్ధియును, సద్భక్తిగలిగినట్టియును వారలకు, జననమరణము లుండవు. వారెల్లప్పుడు తమభక్తుల ఆపదల నుండి తప్పించి, నిజమార్గముల చూపుచుందురు.

అద్భుతమైన ఆత్మ శక్తి

గౌతముడు సత్యమును కనుగొనుటకై అడవికి బయలుదేరి ఎట్టివస్త్రములను ధారణ చేయుచు, ఆ వస్త్రములు తనకు తగినవి కావని చెప్పెను. మహారాజ కొమారుడు సన్యాసి వేషము ధరించెను. ౭ సంవత్సరములు కఠిన తపస్సు జేసినతర్వాత బోధి వృక్షము కడకు వచ్చెను. దానిలో ఒక గడ్డికోయువాడు అతిభక్తితో రెండు గడ్డి గట్టలిచ్చెను. గౌతముడు మిక్కిలి ప్రీతితో స్వీకరించి దానిచే బోధి వృక్షము క్రింద తన ఆసనమేర్పరచి, పూర్వాభిముఖుడై కూర్చుండెను. ఇట్లు ఆసీనుడై "నా శరీరము కృశించినను సరే, చర్మము, మాంసము, శల్యములు నశించినను సరే, నేనన్వేషించు మార్గము గోచరించు వరకును, ఈ యాసనమునుండి లేవను," అనిధృఢనిశ్చయము చేసికొనెను. ఈ వాక్యములో ఎంత ఆత్మశక్తి కలదో గమనించుడు. మనుజుడు తలంచిన ఎట్టి కార్యము కానేరదు! మానవునికి షడ్వర్గాధిపతి (అనగా కామ, క్రోధ, లోభ, మోహ, మదమాత్సర్యములకాధిపతి) వన్నియో సాట్లు గౌతమునిపై దండెత్తెను. కాని జితేంద్రియుడైన బుద్ధుని యేమియు చేయజాలకపోయెను. ఎట్టకేలకు దివ్యచక్షువును, దివ్యజ్ఞాన సిద్ధియును, సంపూర్ణ బుద్ధత్వమును, బడసెను. గౌతమ బుద్ధుడు స్వయంకృషియే మోక్షసాధనమగునని బోధించెను. ఇంతకాలము గడచినను ఆదివ్య సందేశము దేశమునందు మారు మ్రోగుచున్నది. ప్రస్తుతము బుద్ధుడు, "దేశీయులారా! నిద్రనుండి మేల్కొనుడు," అని బోధించుచున్నాడు. ఉపనిషత్తులయందు మహర్షులిదియే చెప్పియున్నారుకదా! బుద్ధుడు అస్థిరమగు దేహమును ౮౦ సంవత్సరముల వయస్సున త్యజించెను. ఆసమయమున తన శిష్యులకీ సందేశ మొసంగెను. "నిముక్తికై నిరంతరము పాటుపడుడు"

(భాషాంతరము)



కంటి ఆరోగ్యము.

ఎప్పుడు, కొంచెముసేపైనను, మిక్కిలి కాంతి గల వస్తువులవైపు చూడకుము.

వెలుగు బాగుగానుండవలయును అది మిక్కిలి ప్రకాశముగా గాని చాల తక్కువ కాంతిగా గాని యుండరాదు. అట్టి వెలుగు మన వెనుకనుండి ఎడమ ప్రక్కనుండి పుస్తకము మీద పడవలయును. కాని కంటి మీద ఎంత మాత్రము పడరాదు. కిటికీపైపు మనము వీపుపెట్టికొని కూర్చుండిన యెట్టి వెలుగు రాగలదు. సరిగాముద్రపడనట్టివిన్ని, చిన్న అచ్చులో ముద్రించినట్టివిన్ని పుస్తకములు, కాగితములు చదువరాదు. అచ్చు అక్షరములు 3/50 అం|| ఎత్తునకు, 1/100 అం|| వెడల్పునకు తక్కువగా నుండరాదు.

సంధ్య వెల్తురులో గాని సూర్యకాంతిలో గాని చదువుట మెరుగైనమిక్కిలి తెల్లకాంతిగల కాగితము లపై చూడకుము. అవి కండ్లను చెడగొట్టి బాధకలిగించును. కండ్లను తరచుగా విశ్రాంతి నిచ్చుచుండవలయును. పేజీ మార్చునప్పుడెల్ల మరొక దిక్కుగా చూచిన విశ్రాంతి కలుగును. పిల్లల ఆరోగ్యవిషయమై నవసరము లేక ఏడు సంవత్సరములకు లోపుగా చదువ నేర్పింపరాదు. రైలులో గాని, బండిలో గాని ప్రయాణముచేయునపుడున్నూ, పడుకొనియున్నూ చదువరాదు.

చదువునప్పుడు, వ్రాయునప్పుడు తల, వళ్లు నిలువుగా నుంచవలయును. వంచరాదు. కూర్చుండుటకు సౌఖ్యముగానుండునట్లు కుర్చీలు మేజాలు తయారు చేయవలయును. పిల్లలు పుస్తకముల మీదికి వంగవలసిన అవసరముండరాదు. పుస్తకము మీద పడు మారు చదువుటకూడదని తెలియజేయవలయును. కంటికి 12–18 అం|| దూరములో పుస్తకముండునట్లుగా బల్లలు తయారు చేయవలయును. మేజాబల్ల 30 డిగ్రీలు ఏటవాలుగా నున్న పుస్తకముమీద పడుచూచుచదువవలెను. బడిపిల్లలలో గూన, తలవంచుట, కూర్చుండుటలో లోపముచే గల్గును. వెంటనే పిల్లవాడు గాని ఉపాధ్యాయుడు గాని తగు శ్రద్ధవహింపవలెను. లేనిచో బాధ హెచ్చగును.

ప్రశ్నలిమనకు యీ క్రింది చిహ్నములచే రాబోవు కీడును తెలియజేయగలవు. తగు శ్రద్ధ తీసికొనవలెను. ఇచ్చినపని చిహ్నములు కండ్లవెంబడి నీరు కారుట, మండుట, వెలుగునసహింపజాలకుండుట, దురద, ఎరుపు, కంటిమీద పుసుపులు, కనురెప్పలు వాచుట, ఒక కంటికన్న మరొక కన్ను చిన్నదిగా నుండుట, వల్లనివలయును తెర్పుటకు, కంటి చుట్టూ ముడుతలు, నల్తి, వాంతి, కండ్లుదార్చుట, తలదిమ్ము, తలనొప్పి, చదువునందయిష్టము, నిద్రమత్తు, మూర్ఛ, శ్రద్ధగానే పని చేయలేకపోవుట, త్వరగా కోపగించుకొనుట, పరధ్యానము, అలపు, కండ్లకు 14 అం|| కు మించిన దూరములోగాని సమీపమున గాని పుస్తకముంచి చదువుట, చిన్న అక్షరములు చదువుటకు కష్టపడుటలు, వల్లని చుక్కలగుపడుట, మబ్బుకమ్మినట్లుండుట, స్పష్టముగ నుండు వారములు ప్రశ్నించిన దుమ్ముట్లుండుట.

అనుభవజ్ఞు నేత్రవైద్యుడు, డాక్టరు కె. కి. పోషయ్య, యమ్. బి. యన్ పి. యమ్. యల్. యం. (యూనివర్సిటీ). హార్వీ అండు కంపెని, నేత్రవైద్యులు, సులోచనములమ్మువారు. (అండమ్) జేమ్సుబజారు, సికింద్రాబాదు.

ఉత్తమ గ్రంధములు.

ఇదివరకు పండితులకు మాత్రమే దొరుకుచుండెడివి.

ప్రాచీన కవుల కృతులు.

సూతసంహిత—పట్టమెట్ట సోమనాధకవి	వెల ౨–౦–౦
(౫౫౦ పుటల పెద్ద గ్రంథము)	
బ్రహ్మోత్తర ఖండము	,, ౧–౮–౦
షట్చక్రవర్తిచరిత్రము ప్రౌఢకవి మల్లారెడ్డి కవి	వెల ౧–౦–౦
పద్మ పురాణము ,,	,, ౧–౦–౦

వెలలన్నియు కల్దారులే

పలయువారి క్రింది విలాసమునకు వ్రాసి తెప్పించుకొనవచ్చును మేనేజర్

గోలకొండ పత్రికా కార్యాలయము

త్రూపుబజారు హైద్రాబాదు దక్కన్

విత్తనములు

వర్షకాలపు మొలకలు

అన్నిరకాల కాయల పుష్పవిత్తనము లమ్ముదుము. మొలకలగూర్చి ఆర్డరులను తీసుకొందుము. తోటలు వేయువిధములు తెలిపెదము. అన్ని విధముల వృక్షముల గూర్చి సలహానిత్తుము. వెలలు తెలుపుపట్టిక పంపబడును.

ఎం. ఆర్. సిద్దరామయ్య ఎఫ్. ఆర్. ఎచ్. ఎస్ (లండన్) తోటవ్యవసాయ నిపుణుడు.

హాయిదరు హార్టికల్చరల్ ఇనిస్టిట్యూట్,

బుల్లెటిన్ ఆఫీసు సమీపము,

౧౫౦. జేమ్సుస్ట్రీటు, సికింద్రాబాదు

ఉపయోగించుడు

“ఇలియాస్ కంపెని”

యొక్క—


హిందూ దేశమందు మిక్కిలి ప్రశంసింపబడిన, మేలైన, మంచి సువాసనగల, అన్నిరకముల తేయాకు, తేయాకుపొడి ప్రతి దుకాణమునందు దొరకును.

ఏజంట్—గోపాల్దాసు నారాయణజీ

౨౫౫ రాష్ట్రపతిస్ట్రీటు

సికింద్రాబాదు (దక్కన్.)

రబ్బరు స్టాంపులు



మా వద్ద అన్నివిధముల రబ్బరు స్టాంపులు మేలైనవి చాల చౌక ధరలకు తయారు చేయబడును. నమూనాల పట్టిక ఉచితము.

ముజఫర్ కంపెని, రబ్బరుస్టాంపు మేకరు, శ్రీకృష్ణమందిరం సమీపము, మార్కెటు రోడ్డు, హైద్రాబాదు.

విండోలు

ఉరగతి తెలుగు సనాతన ధర్మము. నిజాము రాష్ట్రమందలి అన్ని పాఠశాలలోను చదువబడుచున్న అత్యుత్తమ వేదాంత గ్రంధము. వెల. 1-0-0

హాలీలు (చిత్రకథలు) ,, 1-0-0

ములుగు వెంకటరమణయ్య,

ఖమ్మంమెట్టు (నిజాం.)

రెడ్డికుల నిర్ణయచంద్రిక.

ఆంధ్రభాషా పోషకులును దానశీలసంపన్నాధీశ్వరులునగు శ్రీ రాజా రాజేశ్వర రావు బహద్దరు గారు బహుధనము వ్యయముచేసి శ్రీమాన్ శేషాద్రి రమణ కవులు శతావధానులు శ్రీమాన్ పెద్దమందడి వేంకటకృష్ణ కవి, మరికొందఱు విద్వద్గ్రంథకర్తలతో వివిధాధారములతో రెడ్లకులము క్షత్రియులని సజాతులని నిర్ణయించి వ్రాయించిన గ్రంథము ముద్రితముగా నున్నది. పలయువారలకిదిగో ఉత్తరము వ్రాసిన సరసమైనవెలకు వి. పి. ద్వారా పంపబడును.

గోలకొండ ప్రెస్

త్రూపు బజారు,

హైదరాబాదు దక్కన్

ఓటో దిల్ బహారు.

(రిజష్టర్డు)

నానావిధములు అత్తరులు చాలకు పయోగించుచుండవచ్చును. కాని ఓటో దిల్ బహారు వంటి అత్తరు ఇది పరిమళ పుష్పములచే నూతన విధముగ తయారు చేయబడినది. కొన్నిచుక్కలు వేసిన దాని వాసన వ్యాపించి మనస్సు, మెదడునకు ఉల్లాసము నిచ్చును. ఇది దివిధమైన మిశ్రమముతో ఈ అత్తరు దానికదియే సాటి మిక్కిలి ప్రఖ్యాతి గాంచినది.

ఒకడ్రాము బుడ్డి గల ధర రు. ౧–౯–౦ కంపెనీ.

అరడ్రాము ,, ,, ,, ,, ౦–౧౨–౦ .

అరఔన్సు ,, ,, ,, ,, ౬–౦–౦

సువాసనగల కొద్దిఉచితముగా పంపబడును

ఓటో రోజ్.

ఇదిగులాబి పుష్పములచే తయారు చేయబడినది. మెరుగైనగుణములు యిందుకొన్ని చుక్కలు వేసిన గులాబి పుష్పముల సువాసన వ్యాపించును. (ఒక ఔన్సు బుడ్డి వెల రు ౧–౧–౦) కంపెని.

ఓటో హెన్నా.

ఇది మల్లెపువ్వులచే తయారు చేయబడినది చాల పరిమళము కలది. (ఒక ఔన్సు బుడ్డి వెల రు. ౧–౧౫–౦) కంపెని.

సోల్ ఏజంట్లు—ది ఆంగ్లో ఇండియన్ డ్రగ్ అండు కెమికల్ కంపెని, ౧౫౫ జుమ్మామసీదు బొంబాయి.

నిజాంరాష్ట్రమున ఏజెంటు—

పూర్ణదాసు రఘునాథదాసు

చార్మినారు, హైద్రాబాదు.

REG. No. N. 45. REG. No. M. 218

గోలకొండ పత్రిక
ప్రతిబుధవారము హైదరాబాదు, దక్కను.
సంవత్సరము చందా రు. ౬-౦-౦
అర్ధసంవత్సరము ,, ,, ౩-౧౨-౦
విడి ప్రతి ౦-౧-౮

STAMP.